
మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

కేసీఆర్ నిషాణను ఎవరు చెరపలేరు

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

ఎల్‌బీనగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): కేసీఆర్ నిషాణను ఎవరు చెరపలేరని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. శనివారం ఆర్కేపురం సురభి హోటల్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ అంటే కేసీఆర్ అని కేసీఆర్ అంటే తెలంగాణ అని అన్నారు. ఆయన రాష్ట్ర ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించిన విధంగానే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నిరంతరం ప్రజలకు సేవ చేసే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీధర్, బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ, పటేల్ సునీతరెడ్డి, రాంనర్సింహగౌడ్, నగేషం ఊర్మిలరెడ్డి పాల్గొన్నారు.


చంచల్‌గూడ అంజుమన్ లేన్‌లో ఓటర్లను కలుస్తున్న ఎమ్మెల్యే బలాల

ఎంఐఎం చేసే అభివృద్ధికి అండగా నిలవాలి: బలాల

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఆజంపుర డివిజన్‌లోని పలు ప్రాంతాల్లోని ఇంటింటికి వెళ్లి హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని చంచల్‌గూడ అంజుమన్, ఖాదర్‌ఖాన్ డెయిరీ లేన్, ఇబ్రహిం ఫంక్షన్ హాల్ లేన్ తదితర ప్రాంతాల్లో ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎంపీగా మరోసారి అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ మోహీయుద్దీన్ అబ్రార్, అలీం, అనాస్‌ఖాద్రీ, మోయిన్ పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించి మోదీకి అండగా నిలవండి

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ బీజేపీ ఎంపీగా పోటీ చేస్తున్న తనను గెలిపించి ప్రధాని మోదీకి అండగా నిలవాలని ఎంపీ అభ్యర్థి మాధవీలత ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆమె మలక్‌పేట పద్మానగర్, శంకరనగర్, సాయిబాబానగర్, సరోజినీనగర్‌లోని ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఈసారి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఓటర్లందరు బీజేపీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని, అదే బాటలో మలక్‌పేట ఓటర్లు కూడా బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పద్మానగర్ బస్తీలో ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత


మీర్‌పేట్‌లో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రెడ్డి

మోదీ వల్లనే ప్రపంచంలో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు

● బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా

సరూర్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ వల్లనే ప్రపంచంలో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు లభించిందని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి మీర్‌పేట్‌లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ శత్రుదేశాల నుంచి భారత్‌ను రక్షిస్తూ, ధర్మాన్ని కాపాడుతూ, ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ మోదీ పాలన సాగుతున్నదని అన్నారు. భారతదేశం మరింత అభివృద్ధి సాధించి, ప్రపంచదేశాల కన్నా మేటిగా నిలవాలంటే మరోసారి మోదీ ప్రధాని కావాల్సిన అవసరం ఉన్నదని కొండా పేర్కొన్నారు. ఈ దృష్ట్యా వచ్చే ఎన్నికల్లో చేవెళ్ల స్థానంలో తనను భారీ మెజారిటీతో గెలిపించి మోదీ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి, పార్టీ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు పెంద్యాల నర్సింహ, ప్రధాన కార్యదర్శులు మధు, సోమేశ్, కౌన్సిల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గోవర్ధన్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూపీ నుంచి నగరానికి కొరియర్‌లో గంజాయి చాక్లెట్లు

● ఒక్కోటి రూ. 40కి విక్రయం

● నిందితుడి అరెస్ట్ : 4 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మత్తును కలిగించే గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న యువకుడిని సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ కంచన్‌బాగ్ పోలీసులు కలిసి అరెస్ట్ చేశారు. బాలాపూర్‌కు చెందిన మహ్మద్ మాజిద్ అలియాస్ మాజిద్(33) పాన్‌షాపు నిర్వహిస్తున్నాడు. ఇతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన రంజన్‌సింగ్ నుంచి కిలో గంజాయి చాక్లెట్లు రూ. 2వేల చొప్పున కొనుగోలు చేసి, విద్యార్థులకు, కార్మికులకు విక్రయిస్తున్నాడు. ఇటీవల మాజిద్ 8కిలోల గంజాయి చాక్లెట్లు ఆర్డర్ చేసి, రూ. 8వేలు రంజన్‌సింగ్‌కు చెల్లించాడు. రంజన్‌సింగ్ కొరియర్ ద్వారా 4 కిలోల గంజాయి చాక్లెట్లు పంపాడు. ఈ గంజాయి చాక్లెట్లు శ్రీమహంకాల్ పేరుతో తయారవుతున్నాయి. ఒక్కో ప్యాకెట్‌లో 40 గంజాయి చాక్లెట్లు ఉంటాయి. ఒక్కో చాక్లెట్ రూ. 40 చొప్పున విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. కొరియర్‌లో వచ్చిన చాక్లెట్లను తీసుకొని విక్రయించేందుకు బైక్‌పై వెళ్తున్న మాజిద్‌ను, పక్కా సమాచారంతో హఫీజ్‌బాబానగర్ వద్ద సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, కంచన్‌బాగ్ పోలీసులు కలిసి అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 4 కిలోల గంజాయి చాక్లెట్లు, బైక్, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.


స్వాధీనం చేసుకున్న గంజాయి చాక్లెట్లతో పాటు నిందితుడు మాజిద్

గంజాయి విక్రేత అరెస్ట్ : 2 కిలోల గంజాయి స్వాధీనం

హాస్టల్‌లో ఉంటూ గంజాయి విక్రయాలు చేస్తున్న యువకుడిని హెచ్‌న్యూ సిబ్బంది మధురానగర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన బి సత్యసాయి అలియాస్ సత్య(27) మధురానగర్‌లో ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. గంజాయి సేవించడానికి అలవాటుపడ్డ ఇతడు భద్రాద్రి జిల్లా పాల్వంచలో వినోద్ అనే గంజాయి విక్రేతతో పరిచయం పెంచుకున్నాడు. పాల్వంచ నుంచి గంజాయి కొనుగోలు చేసి, మధురానగర్‌లో విక్రయిస్తున్నాడు. ఇతడి దందాపై పక్కా సమాచారమందుకున్న హెచ్‌న్యూ, మధురానగర్ పోలీసులు సత్యసాయిని అరెస్ట్ చేసి, 2 కిలోల గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.



కందుకూరు : నేదునూరులో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి


ఆర్కేపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంక్షేమ పథకాల అమలుకు కాంగ్రెస్‌ను గెలిపించాలి

● చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 27 : సంక్షేమ పథకాలు అమలుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని ఈ ఎన్నికల్లో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని సరస్వతిగూడ, లేమూరు, తిమ్మాపురం, రాచులూరు, గూడూరు, పులిమామిడి, నేదునూరు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యేలు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తీగల కృష్ణారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనీతారెడ్డిలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు రంజిత్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తూచతప్పకుండ అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కూడ కాకుండానే ప్రతిపక్షాల నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఏటా 3700 ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. తనకు చేవెళ్ల పార్లమెంట్ ప్రజల సమస్యలు క్షుణ్ణంగా తెలుసని ఈ ఎన్నికల్లో మరోసారి అవకాశం ఇస్తే సమస్యలను పూర్తిస్థాయిలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దెబ్బడగూడ గ్రామానికి చెందిన ఎల్మటి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, సరికొండ మల్లేష్, కృష్ణ నాయక్, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, వైఎస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు డీ.నర్సింహాచారి, నాయకులు వట్నాల ఈశ్వర్ గౌడ్, సన్నీళ్ల నర్సింహ, ఎండీ అఫ్జల్‌బేగ్, బొక్క భూపాల్‌రెడ్డి, మద్ది కరుణాకర్‌రెడ్డి, ఎస్ వెంకట్రామ్‌రెడ్డి, ఎగిరిశెట్టి నర్సింహ, సరికొండ జగన్, ఢిల్లీ శ్రీధర్, కొలన్ విఘ్నేశ్వర్‌రెడ్డి కత్తుల వెంకటేశ్, నాగిళ్ల రవి, నీలం వెంకటేశ్, బొక్క సంజీవరెడ్డి పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించండి

● టీపీసీసీ ప్రతినిధి దేపభాస్కర్‌రెడ్డి

ఎల్‌బీనగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపునకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేజ్-1,2లో గడపగడపకు పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి తనయుడు ఆర్యన్‌రెడ్డితో కలిసి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందాలంటే రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, పిట్ట హరినాథ్‌రెడ్డి, నిజాముద్దీన్, రమేష్‌నేత, యాదవరెడ్డి, లింగస్వామిగౌడ్ పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో కార్పొరేటర్ ఇంటింటి ప్రచారం

మియాపూర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట డివిజన్ ఆల్విన్‌కాలనీలో కార్పొరేటర్ పూజిత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ఆప్యాయంగా పలుకరిస్తూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించి రంజిత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

హైదర్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా శనివారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన హామీలు నేరవేరుస్తున్న కాంగ్రెస్‌కు ఓట్లువేసి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.


మీర్‌పేట్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో నేతలు

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

సరూర్‌నగర్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మీర్‌పేట్‌లోని లలితానగర్ చౌరస్తాలో పార్టీ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ దుర్గా దీప్‌లాల్, డిప్యూటీ మేయర్ విక్రమ్‌రెడ్డి, కౌన్సిల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ భూపాల్‌రెడ్డి హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పలువురు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రవీందర్

సైదాబాద్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా సైదాబాద్ పూసలబస్తీకి చెందిన కావేటి రవీందర్‌ను నియమిస్తూ కమిటీ అధ్యక్షుడు వలీ ఉల్లా సమీర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ నగరంలో కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు, హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి వలీ ఉల్లా సమీర్ గెలుపు కోసం కృషి చేస్తానని వెల్లడించారు.

బీజేపీ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడిగా రాజేష్‌కుమార్

కొత్తపేట : బీజేపీ కొత్తపేట డివిజన్ నూతన అధ్యక్షుడిగా మంచి రాజేష్ కుమార్ నియమితులయ్యారు. శనివారం తన కార్యాలయంలో కార్పొరేటర్ పవన్‌కుమార్ ఆయనకు నియామకపత్రాలు అందజేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, పార్టీ నాయకులందరికి రాజేష్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

29, 30న ఉచిత గ్రాండ్ టెస్ట్

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీచైతన్య అకాడమీ విద్యా సంస్థలో ఎంసెట్, నీట్ పోటీ పరీక్షలు రాయనున్న విద్యార్థుల కోసం ఈనెల 29, 30వ తేదీల్లో ఉచిత గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ వీబీ రుషి తెలిపారు. ఈ ఉచిత గ్రాండ్ టెస్ట్ మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరగనుంది. ఎంసెట్, నీట్ పోటీ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఫైనల్ పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చని ఆయన సూచించారు. మరిన్ని వివరాల కోసం 9885734904 ద్వారా సంప్రదించవచ్చన్నారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ

కొత్తపేట: మోహన్‌నగర్ - నాగోల్ దారిలోని 'విజేత రిందా మెడోస్' అపార్టుమెంట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో శనివారం బాటసారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ మహిళలకు మజ్జిగ పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాటసారులు కాస్త ఉపశమనం పొందడానికి వారికి మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో అపార్టుమెంట్ అధ్యక్షుడు రవి, ప్రతినిధులు సైదారావు, హనుమంతరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడించండి: సీఐటీయూ

వనస్థలిపురం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): కార్మిక వ్యతిరేక, మతోన్మాద, అభివృద్ధి నిరోధక, కార్పొరేట్ అనుకూల బీజేపీని ఓడించి, భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కార్మికులను కాపాడుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శనివారం ఆటోనగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి భూపాల్ హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు కార్మికులకు, ఉద్యోగులకు ఎంతో కీలకమైనవన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించి, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందన్నారు. కార్మిక హక్కులను కాలరాసి, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరిస్తున్న మోదీ ప్రభుత్వానికి ఓటుతోనే తగిన బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి, సభ్యులు వీరయ్య, వెంకన్న, చైతన్య భీమానాయక్, లింగంయాదవ్, రాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.

హిందూ మతంలోకి క్రిస్టియన్ కుటుంబం


పూజా కార్యక్రమంలో మోహనాచంద్రన్ కుటుంబసభ్యులు

సైదాబాద్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన ఓ క్రిస్టియన్ కుటుంబం శనివారం సైదాబాద్ ఆర్య సమాజంలో హిందూ మతం స్వీకరించారు. కేరళ రాష్ట్రానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హరికృష్ణ మోహనా చంద్రన్ సుమారు 25 సంవత్సరాల క్రితం ఉద్యోగరీత్యా బెంగుళూరుకు వచ్చి ప్రేమ వివాహం చేసుకుని హిందూ మతం నుంచి క్రిస్టియన్‌గా మారారు. కుటుంబ పెద్దల అంగీకారంతో శనివారం నగరానికి వచ్చి ఆర్యసమాజ్ ప్రతినిధి సభ మంత్రి హరికృష్ణ ఆర్య సమక్షంలో మోహనాచంద్రన్ తన ఆరుగురి సంతానంతో హిందూ మతంలోకి మారారు. మొదట శుద్ధి మంత్రం నిర్వహించి గాయత్రి మంత్ర జపంతో హిందూ మతంలోకి వచ్చినట్లు హరికృష్ణ ఆర్య తెలిపారు.

పదవుల కోసం పెదవులు మూసుకొనే వాడిని కాదు

● బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రతిపక్షంలో ఉన్న నాయకులు పాలక పక్షంపై కొట్లాడడం రాజకీయాల్లో సహజంగా జరిగే పరిణామాలేనని, తాను మాత్రం అధికార పార్టీలో మంత్రిగా ఉండి కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో కొట్లాడిన వ్యక్తినని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కూకట్‌పల్లిలోని పీఎస్ఎం హైస్కూల్ ఆవరణలో శనివారం ఐటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేను ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో జీతం పెంపుతోపాటు పలు సమస్యలపై మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగారు.. వారి సమస్యను పరిష్కరించాలని, డ్రైనేజీ సంపుల్లో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్నారని అప్పటి సీఎం కేసీఆర్‌ను కోరితే.. ఆయన నా విన్నపాన్ని పట్టించుకోకుండా ఒక్క సంతకంతో 1700మంది కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించారని ఈటల తెలిపారు. నా రాజ్యంలో సంఘాలు, సమ్మెలకు ఆస్కారం లేదంటూ కేసీఆర్ తనపై ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు ఇలాంటి పాలన విషయాల్లో జోక్యం చేసుకోవద్దంటూ హెచ్చరించారని ఈటల వాపోయారు. కానీ ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి తన సంఘీభావం తెలిపినట్లు పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా.. పదవుల కోసం ఏనాడు పెదవులు మూసుకొనే విధానం తనది కాదని వివరించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను నేరుగా ప్రధాని దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే అవకాశం తనకు ఉంటుందని, ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. అనంతరం కూకట్‌పల్లిలోని మైత్రినగర్, సాయినగర్ ప్రాంతాలకు చెందిన పలువురు స్థానికులు బీజేపీ జిల్లా కోకన్వీనర్ యంజాల పద్మయ్య ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఈటల నవనీత్, సంతోష్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, శ్రీకర్‌రావు, యంజాల పద్మయ్య పాల్గొన్నారు.


ఐటీ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్


ఇంటింటి ఎన్నికల ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

కేపీహెచ్‌బీలో ఈటల ప్రచారం

కేపీహెచ్‌బీకాలనీ: పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటువేసి తనను గెలిపించాలని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఓటర్లను కోరారు. ఈ మేరకు శనివారం కేపీహెచ్‌బీలోని ఇందూ, మంజీరా, ఎస్ఎస్ఎల్, లోధా నివాసితులతో సమావేశమై నరేంద్రమోడీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాల్సిన అవసరాన్ని వివరించారు. దేశంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

బూటకపు వాగ్ధానాలతో గద్దెనెక్కిన రేవంత్‌కు ప్రజలే బుద్ధిచెప్పాలి

జవహర్‌నగర్: అసెంబ్లీ ఎన్నికలలో బూటకపు వాగ్ధానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పటి వరకు ఒక్క కొత్త పింఛన్ అయిన మంజూరు చేశా రా.. కల్యాణలక్ష్మి పథకంలో లక్షా పదహారువేలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు ఒక్కరికైన బంగారం ఇచ్చారా అని సీఎంని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. జవహర్‌నగర్‌లో శుక్రవారం రాత్రి ఫైరింగ్‌కట్ట నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ ప్రజలు పువ్వు గుర్తుకే ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్, కమల్ పాల్గొన్నారు.

దేశం కోసం మోదీ.. మోదీ కోసం మనం

చంపాపేట: దేశం కోసం మోదీ..మోదీ కోసం మనం ఆయన వెంట నడవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్‌లోని మారుతీనగర్ కాలనీలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓట్లేసి ఈటలను పార్లమెంట్‌కు పంపాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌కుమార్, నవీన్‌కుమార్, రవీందర్‌రావు, ఈశ్వరయ్యగౌడ్, రమేష్, రాజేందర్, వినోద్ పాల్గొన్నారు.

సీఎం రోడ్ షోను విజయవంతం చేయండి: మధుయాష్కీగౌడ్

వనస్థలిపురం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం సాయంత్రం వనస్థలిపురం సుష్మా చౌరస్తా నుంచి రైతుబజార్ వరకు నిర్వహించే సీఎం రోడ్ షోను విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం వనస్థలిపురంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ పదేళ్ల దుర్మార్గ పాలనకు చరమగీతం పాడి ప్రజాపాలన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సమర్థపాలనను సహించలేని బీఆర్ఎస్, బీజేపీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలని చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేడు వనస్థలిపురంలో నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు షోను ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, నాయకులు రామ్మోహన్ గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, వజీర్ ప్రకాశ్‌గౌడ్, కుట్ల నర్సింహయాదవ్, మకుటం సదాశివుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మధుయాష్కీ గౌడ్

ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ధ్యేయం

దిల్‌సుఖ్‌నగర్: దేశంలోని ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసమే, ప్రతి మహిళకు ఏడాదికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం చైతన్యపురి డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మధుయాష్కీగౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుని వలే పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన విన్నవించారు. కార్యక్రమంలో తెలంగాణ రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఎస్వీ కృష్ణప్రసాద్, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, గడ్డిఅన్నారం మాజీ ఫ్లోర్‌లీడర్ బద్దుల వెంకటేశ్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు కె.శశిధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్నాచర్‌లుగా మారిన డ్యాన్సర్లు

● ఇద్దరు చైన్ స్నాచర్ల అరెస్ట్

● గొలుసు స్వాధీనం

హైదరాబాద్ సిటీ : తమలో ఉన్న కళను మెరుగుపరిచి ఉన్నత స్థానాలకు చేరాల్సిన డ్యాన్సర్లు పెడదారిపట్టి స్నాచింగ్ చేసి పోలీసులకు పట్టుబడ్డారు. ఇబ్రహీంపట్నం మల్లెలగూడ ప్రాంతానికి చెందిన గారాల ప్రసాద్‌గౌడ్ అలియాస్ డ్యాన్సర్ ప్రసాద్(24) ఈవెంట్లలో డ్యాన్సర్‌గా పనిచేస్తున్నాడు. మల్లాపూర్ బాలాజీనగర్‌కు చెందిన వద్యావత్ గణేష్(21)కూడా డ్యాన్సర్, ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరూ కలిసి సులభంగా డబ్బు సంపాదించేందుకు స్నాచింగ్ చేయాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా ఈనెల 16న రాత్రి 7.30 ప్రాంతంలో నడుచుకుంటూ వస్తున్న మహిళ మెడలోని చెయిన్ స్నాచ్ చేసి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి స్నాచింగ్ చేసిన బంగారు గొలుసు, యాక్టివా వాహనం, రెండు మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.


స్వాధీనం చేసుకున్న బంగారు గొలుసు

అదుపుతప్పి కారు బోల్తా..

● ఇద్దరు మృతి

అబ్దుల్లాపూర్‌మెట్ : కారు అదుపుతప్పి బోల్తా పడగా 9ఏళ్ల బాలుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన ఉమర్‌ఖాన్‌గూడ వద్ద శనివారం జరిగింది. వివరాల ప్రకారం.. హయత్‌నగర్ సూర్యనగర్‌కాలనీకి చెందిన గోపిగౌడ్(18) తన నలుగురు స్నేహితులతో కలిసి కారులో శనివారం సాయంత్రం శివారులోని సంఘీటెంపుల్‌కు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు సంఘీటెంపుల్‌కు సమీపంలోని ఉమర్‌ఖాన్‌గూడ వద్దకు చేరుకోగానే మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. పల్టీలు కొడుతూ రోడ్డు పక్కన చెట్లలోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో కారులో నుంచి ఐదుగురు ఎగిరిపడ్డారు. ముందు సీట్లో కూర్చున్న క్రితిక్‌గౌడ్(14) అక్కడికక్కడే మృతి చెందగా.. కారు నడుపుతున్న గోపి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మరో ముగ్గురికి గాయాలైనట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


ఘటనా స్థలంలో క్షతగాత్రులు